


# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

ఆగష్టు - 2019

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy

సంపుటి : 1 | సంచిక : 2 | పేజీలు : 4


## దేశభక్తి, సమైక్యత దేశానికి సంపదగా నిలుస్తున్నాయి

### ఏయూవీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, ఆగస్టు :** దేశభక్తి, సమైక్యభావన దేశానికి నిజమైన సంపదలుగా నిలుస్తున్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ బాస్కెట్‌బాల్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు జాతి నిర్మాణానికి వారధులుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మస్థైర్యాన్ని నింపుతూ మెరుగైన సమాజాన్ని నిర్మించాలనే భావనకు జాతిపిత మహాత్మ గాంధీజీ బాట వేసారని గుర్తుచేసుకున్నారు. ప్రతీ వ్యక్తి దేశంకోసం తాము ఏమి చేసామని ప్రశ్నించుకుంటూ, ఆదిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్య అనే మహావృక్షం నుంచి వచ్చిన జ్ఞానమనే విత్తనాలను నలుమూలలా విస్తరింపచేయాల్సిన అవసరం ఉందన్నారు. నైతికత, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను, సమిష్టిగా అందిస్తూ నిరక్షరాస్యత, పేదరికం, అవినీతి, టెర్రరిజం, నిరుద్యోగం, కాలుష్యం, బాల కార్మిక వ్యవస్థ, జనాభావిస్పోటనం వంటి సమస్యలకు పరిష్కారాలను చూపడం ఎంతో అవసరమన్నారు. నేటి తరం యువత జ్ఞానంతో సుసంపన్నం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

4వ పేజీ తరువాయి

## వర్సిటీతో అనుబంధం మరింత బలోపేతం కావాలి

## రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి



**ఏయూ న్యూస్, ఆగస్టు** :ఆంధ్రవిశ్వవిద్యాలయంతో రక్షణ రంగాల అనుబంధం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పి.హరి ప్రకాష్ అన్నారు. బుధవారం ఉదయం ఆయన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హరి ప్రకాష్ మాట్లాడుతూ రక్షణ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు విద్యోన్నతి, నైపుణ్య అభివృద్ధికి ఏయూ అందిస్తున్న సహకారం నిరుపమానమన్నారు. భవిష్యత్తులో సైతం ఇదే విధమైన సహకారాన్ని రక్షణ రంగాల ఉద్యోగులకు అందించాలని కోరారు. మరిన్ని కోర్సులను మంజూరు చేస్తామని, వీటి నిర్వహణ బాధ్యతను ఏయూ స్వీకరించాలని ప్రతిపాదించారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూను గుర్తించి రక్షణ రంగాల ఉద్యోగులకు శిక్షణకు కేంద్రంగా ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. వర్సిటీలోని విలువైన మానవ వనరులను సద్వినియోగం చేస్తూ పూర్తిస్థాయిలో త్రివిధ దళాల సిబ్బందికి వారి ఆసక్తి, సామర్ధ్యాలకు అనుగుణంగా అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పి.హరి ప్రకాష్‌ను వర్సిటీ తరపున సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ రక్షణ రంగాల విద్యా సంబంధ కార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## వీసీ ప్రసాద రెడ్డిని అభినందించిన ఇగ్నో సంచాలకులు

**ఏయూ న్యూస్, ఆగస్టు** :ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ఇగ్నో విశాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ రాజారావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సీ కార్యాయంలో ఆచార్య ప్రసాద రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజారావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నియామకం కావడం వలన వర్సిటి అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.



## వర్సిటీ నిర్మాణాలపై నివేదిక సమర్పించిన నిపుణుల కమిటీ

## నిర్మాణ పనుల పర్యవేక్షణకు విజిలెన్స్ కమిటీ ఏర్పాటు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వెల్లడి

ఏయూన్యూస్,ఆగస్టు, వర్సిటీలో జరుగుతున్న భవన నిర్మాణాల నాణ్యత, టెండర్లపై అధ్యయనం చేయడానికి నియమించిన ముగ్గురు సభ్యులు కమిటి బుధవారం సాయంత్రం తమ నివేదికను వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి అందజేశారు. కమిటి సభ్యులు ఇరిగేషన్ విభాగం విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఎం.టి.రాజు, రోడ్లు భవనాల శాఖ విశ్రాంత ఎస్ఇ వానపల్లి హనుమంత రావు, ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు జి.వి.ఆర్ శ్రీనివాసరావులు వర్సిటీ వీసీతో సమావేశమై నివేదికను అందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి కమిటీ సభ్యులతో మాట్లాడుతూ భవిష్యత్తులో వర్సిటీలో జరిగే నిర్మాణ పనులపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ, పరిశీలన ఉంచే విధంగా ప్రత్యేక వ్యవస్థను, విధానాన్ని రూపొందించి,అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో జరిగే నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత, జవాబుదారీతరం పెంచే విధంగా నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేకంగా విజిలెన్స్ కమిటీని నియమించనున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. నివేదికలో భాగంగా ప్రధానంగా విద్యుతీకరణ(ఎలక్ట్రికల్)క ు సంబంధించిన పనుల్లో 7.5 శాతానికి జరగాల్సిన పనులు 12.5 శాతం అధిక ధరలకు పనులు నిర్వహించినట్లు కమిటి సభ్యులు గుర్తించారు. నాన్ ఎస్ఎస్ఆర్ విభాగంలో ఒకే విధమైన ధరలు వర్తింపచేయకుండా ఇంజనీర్లు ఒక్కోవిధంగా ధరలను అనుసరించడం జరుగుతున్నట్లు కమిటి గుర్తించింది. ఇప్పటి వరకు జరిగిన పనులపై నాణ్యత అంచనా ప్రక్రియ సక్రమంగా జరగలేదని కమిటి స్పష్టం చేసింది. వ్యవస్థను బలోపేతం చేస్తూ నాణ్యత ప్రమాణాలు పరిశీలిస్తూ, పెంపుదల చేయడానికి పలు సూచనలు కమిటి సూచించింది. రూసా పథకంలో భాగంగా జరుగుతున్న పనులను ఏపి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఇడబల్యూఐడిసి) కు అప్పగించారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని,.

2వ పేజీలో

## ఏపి ఆర్‌సెట్ కన్వీనర్‌గా ఆచార్య కె.శ్రీనివాస రావు

### అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, మార్చి:రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పరిశోధనల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిరీసెర్చ్ సెట్ (ఏపిఆర్‌సెట్) ప్రవేశ పరీక్ష కన్వీనర్‌గా ఏయూ స్టాటస్టిక్స్ విభాగం సీనియర్ ఆచార్యులు కె.శ్రీనివాస రావును నియమిస్తూ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఏయూ చేపట్టనుంది. ఏపిఆర్‌సెట్ చైర్మన్‌గా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి వ్యవహరిస్తారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను ఏయూకు ఉన్నత విద్యామండలి పంపింది. ఏపిఆర్‌సెట్ కన్వీనర్‌గా నియమితులైన ఆచార్య కె.శ్రీనివాసరావును వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో శనివారం ఉదయం అభినందించారు. ఉత్తర్వులను ఆచార్య శ్రీనివాస రావుకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అప్పగించిన

2వ పేజీలో

1వ పేజీ తరువాయి

వీరు చేపట్టే పనులు వర్సిటీ అనుసరిస్తున్న ధరలకంటే 20 శాతం అధిక ధరలకు పనులు జరుగుతున్నట్లు కమిటి సభ్యులు వివరించారు. వీటి నాణ్యతా నిర్ధారణ సదరు సంస్థే జరుతుందని, ఇది సరికాదని కమిటి సభ్యులు వీసీ ప్రసాద రెడ్డికి వివరించారు. రూసా పథకంలో జరిగే పనులపై త్వరలో (ఏపిఇడబల్యూఐడిసి) సంస్థకు లేఖ రాయనున్నట్లు వీసీ ప్రసాద రెడ్డి తెలిపారు. భవనాల నిర్మాణం ముగిసిన తరువాత వర్సిటీ నియమించిన నిపుణులకమిటీ పర్యవేక్షించి, నాణ్యత నిర్ధారణ జరుపుతుందన్నారు. ఇప్పటి వరకు వర్సిటీలో జరుగుతున్న నిర్మాణ పనులు తాత్కాలిక నిలిపి ఇవ్వడం జరిగిందని, నేటి నుంచి పూర్తిస్థాయిలో పనులు పున: ప్రారంభం అవుతాయన్నారు. కమిటి నివేదిక పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

1వ పేజీ తరువాయి

బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. వర్సిటీ పరంగాఅవసరమైన సంపూర్ణసహకారాన్ని అందిస్తామన్నారు. ఆచార్య కె.శ్రీనివాస రావు ప్రస్తుతం ఏయూ స్టాటస్టిక్స్ విభాగాధిపతిగా, ఏపిసెట్ మెంబర్ సెక్రటరీగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. గతంలో నిర్వహించిన ఏపిఆర్‌సెట్‌కు సైతం ఆచార్య శ్రీనివాస రావు కన్వీనర్‌గా సేవలందించారు.

## ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షునిగా ఆచార్య రామమోహన రావు
## అభినందించిన ఆచార్యులు

**ఏయూ న్యూస్, మార్చి:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామడంలి ఉపాధ్యక్షునిగా ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం సీనియర్ ఆచార్యులు, ఆర్ట్స్,కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జె.ఎస్.వి ప్రసాద్ పేరుతో జిఓ132ను విడుదల చేసింది. ఆచార్య రామ మోహన రావు ప్రస్తుతం ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలు అందిస్తున్నారు. గతంలో ఆయన ఏయూ రిజిస్ట్రార్‌గా, పాలక మండి సభ్యునిగా పనిచేశారు. వర్సిటీకి నాక్ సమన్వయకర్తగా, ఐక్యూఏసి సమన్వయకర్తగా విభిన్న బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు. మేనేజ్‌మెంట్ నిపుణుడిగా, సమర్ధ పరిపాలనా దక్షునిగా ఆయన పేరు గాంచారు. వర్సిటీకి చెందిన ఆచార్యునికి ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షునిగా నియమించడం పట్ల వర్సిటీ ఆచార్యులు హర్షం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి పలువురు ఆచార్యులు, ఉద్యోగులు ఆచార్య రామమోహన రావును అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయి

### విద్యార్థుల వైఖరులు సరిగా లేకపోతే కష్టాలు తప్పవు
### మిమ్మల్ని రక్షిస్తాం...తప్పుచేస్తే శిక్షిస్తాం
### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, ఆగస్టు** :ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ విద్యార్థికి బధ్రత కల్పిస్తూ, నాణ్యమైన విద్యను అందించే దిశగా ఏయూ పనిచేస్తుందని, అదే సమయంలో విద్యార్థులు తప్పుచేస్తే తగిన విధంగా శిక్షిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ర్యాగింగ్ నిషేధంపై విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ర్యాగింగ్ చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని, ర్యాగింగ్‌కు పాల్పడి విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారు ఎంతటి వారయినే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్ నిశేధంపై మెదటి సంవత్సరం విద్యార్థులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. తనకు ప్రతీ విద్యార్థి ప్రత్యేకమని ప్రతీ విద్యార్థి సమానమేనన్నారు. విద్యార్థుల సమస్యలను 48 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. విద్యార్థులు మంచి నడవడికను కలిగి ఉండాలన్నారు. విద్యార్థి ఉపయోగించే సెల్‌ఫోన్, సెల్‌ఫోన్‌ను వినియోగించే విధానం, అతని ప్రవర్తన, వ్యక్తిత్వాలను తెలియజేస్తున్నాయన్నారు. రానున్న కాలంలో విశాఖ నగరం ఐటి రంగానికి కేంద్రంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రానికి విశాఖ ఆర్థిక రాజధానిగా నిలుస్తుందని, దీనికి విద్యార్థులే కీలకమన్నారు. విద్యార్థులు నాలుగు సంవత్సరాలు ప్రణాళికా బద్దంగా చదువుకుంటూ జ్ఞానాన్ని





సమకూర్చుకుంటేనే భవిష్యత్ జీవితం ఎంతో బాగుంటుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ర్యాగింగ్ పర్యవసానాలను తెలియజేస్తూ, అధికారుల ఫోన్ నంబర్లతో విభాగాలు, హాస్టల్స్‌లో పోస్టర్లను ఏర్పాటు చేసామన్నారు. ర్యాగింగ్ రహితంగా ఏయూను నిలుపుతున్నామన్నారు. విద్యార్థులు మంచి నడవడికతో సాగాలన్నారు. డిసిపి ఎస్.రంగారెడ్డి మాట్లాడుతూ విలువలను విస్మరిస్తూ, పాశ్చాత్య సంస్కృతిని ఆపాదించుకోవడం సరికాదన్నారు. జూనియర్ విద్యార్థులను మానసికంగా, శారీరకంగా, లైంగికంగా వేధింకడం ర్యాగింగ్ పరిధిలోనికి వస్తుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే వర్సిటీలో ప్రవేశం రద్దు చేసే అవకాశం ఉందన్నారు. సాంకేతికతను యువత సద్వినియోగం చేసుకోవాలని, దుర్వినియోగం చేయరాదన్నారు. పోలీసులు సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని ప్రత్యక్షంగా చూపించారు. 100 నంబరుకు విద్యార్థులతో ఫోన్ చేయించి కేవలం 3నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడకు చేరుకోవడం విద్యార్థులు గమనించారు. పోలీసు వ్యవస్థ ప్రజల సమస్యలపై ఎంత వేగంగా స్పందిస్తుందనే విషయాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపారు. విద్యార్థులకు విలువలు, క్రమశిక్షణ ఆభరణాలుగా నిలుస్తాయన్నారు. వ్యవస్థమీద గౌరవం కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థుల రక్షణ బాధ్యత పోలీసులదని, అదే సమయంలో విద్యార్థులు తప్పులు చేసి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పలు ఉదాహరణలతో వివరించారు. న్యాయవాది కె.మురళీధర్ మాట్లాడుతూ చట్ట పరిధిలో ర్యాగింగ్ నిశేధించబడిందని, తప్పుచేస్తే చట్టం క్షమించదనే విషయం విద్యార్థులు గుర్తెరిగి నడుచుకోవాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడాలనే ఆలోచనలను ముందుగా విద్యార్థులు తమ మనసునుంచి దూరం చేయాలన్నారు. సిటిజన్ ఫోర్స్ నిర్వాహకులు రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలన్నారు. సీనియర్ పాత్రికేయులు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తన వర్సిటీ ప్రతిష్టను ప్రభావితం చేస్తుందన్నారు. ది హిందూ విశాఖ బ్యూరో చీఫ్ సుమిత్ భట్టాచార్య ఏసిపి కులశేఖర్, సిఐ కె. రామా రావు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్ రత్నం తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పూర్వ ప్రిన్సిపాల్ పి.ఎస్ అవధాని విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# విశ్రాంత ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం



ఏయూ న్యూస్, మార్చి: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సుదీర్ఘ కాలం సేవలు అందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఏయూ శ్రీ గాయిత్రీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏయూ రంజని గెస్ట్‌హౌస్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. ఇటీవల పదవీ విరమణ చేసిన ఎస్.ఎల్ నరసింహం, ఏ.వి.ఆర్ శాస్త్రి, డి.ఎస్.ఎల్ నరసింహారావు, డాక్టర్ బి.వి.ఎస్ అవధానిలను సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేయడం తమ పూర్వజన్మ సుకృతమన్నారు. పదవీ విరమణ తరువాత తమకు సత్కరించడం తమకు అమితానందాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ చైర్మన్ హరగోపాల్, గౌరవ అధ్యక్షుడు నందగోపాల్, అధ్యక్షులు సి. హెచ్ సాంబశివరావు, ఉపాధ్యక్షులు రమణమ్మ, కార్యదర్శి కె.వి.ఎన్ క్రిష్ణ, కోశాధికారి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన విశ్వవిద్యాలయం అరకు లోనే ఏర్పాటుచేయాలి

## ఎయు విసికి ఆదివాసీ ఆచార్యుల వినతిపత్రం



ఏయూ న్యూస్, జూలై :నవ్యాంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పాటుచేయనున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం అరకులోనే ఏర్పాటు చేయాలని ఆంధ్రాయూనివర్సిటీలోని ఆదివాసీ ఆచార్యులు వర్సిటీ ఉపకులపతి ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డికి గురువారం అరకు ఎమ్మెల్యే శెట్టి ఫల్గుణ సమక్షంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే శెట్టి ఫల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి లక్షలాది మంది గిరిజనులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అనంతరం సీనియర్ ఆచార్యులు, ఎయు తెలుగుశాఖాధ్యక్షులు ప్రొఫెసర్ జర్రా అప్పారావు మాట్లాడుతూ విభిన్న సంస్కృతులకు నిలయమైన అరకులో కేంద్రీయ ట్రైబల్ వర్సిటీ నెలకొల్పాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. చత్తీష్‌ఘర్, మధ్యప్రదేశ్,ఒరిస్సా, తెలంగాణ, ఝార్ఖండ్ రాష్ట్రాలకు ముఖ్య కూడలిగా అరకు ఉంటుందని, ఈ నేపథ్యంలో ఇక్కడ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఆయా రాష్ట్రాలనుంచి విద్యార్థులకు ఇక్కడ విద్యనేర్చుకునేందుకు ఎంతో ఉత్సుకత చూపిస్తారన్నారు. పర్యాటక ప్రాంతమైన అరకును సందర్శించేందుకు విదేశాలనుంచి ఎంతో మంది విశిష్ట వ్యక్తులను అరకుకు రప్పించే వీలుంటుందని, దీని ద్వారా విద్యార్థులకు మేలైన బోధన అవకాశం ఉంటుందనిచెప్పారు. సువిశాల విస్తీర్ణంలో ఉన్న అరకు కాఫీకి ఇప్పటికే ప్రపంచ స్థాయి బ్రాండ్ ఉందని, దీనిపై మరింత లోతైన అధ్యయనం చేస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. అరకులోని అనేక విలువైన ఔషధ మొక్కలు ఉన్నాయని తద్వారా బోటనీకి, అరుదైన జంతుజాతులు ఉన్నాయని తద్వారా జువాలజీకి, విభిన్న సంస్కృతుల వారున్నందున కళలు, చారిత్రక పరిశోధనలకు ఎంతో అనువైన వేదికగా అరకు నిలుస్తుందన్నారు. విలువైన వాణిజ్య పంటలకు అరకు పెట్టింది పేరుగా కీర్తి నొందిందని గుర్తుచేశారు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్నత విద్యా సంస్థ అయిన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంవలన ఎవరికీ మేలు ఉండదని, ఆశించిన లక్ష్యాలు చేరుకోలేదని అందువలన ఎంతో ప్రాముఖ్యత ప్రాంతమైన అరకు కేంద్రంగా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే లక్షలాది మందికి ప్రయోజనం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారని కొనియాడారు. ఉన్నత విద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు గుర్తుచేశారు. పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్టు ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు పి.అరుణ్‌కుమార్, కె.బసవయ్య, కెవి.రమణమూర్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మండి పద్మరాజు, పరిశోధకులు కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలో మహానేత వైఎస్ఆర్‌కు నివాళి

## విద్యారంగ అభివృద్ధికి వైఎస్ఆర్ విశేష కృషి చేసారు

## వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మార్చి:** స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి 10వ వర్ధంతిని ఏయూలో నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం ఉదయం ఏయూలోని వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. విద్యారంగం అభివృద్ధికి, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయడానికి ఆయన చేసి కృషి నిరుపమానమన్నారు. ఆయన మరణానంతరం తొలి విగ్రహాన్ని ఏయూలో నెలకొల్పడం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయాల స్థాపన, ఉన్నత విద్యను బలోపేతం చేయడం, విశ్వవిద్యాలయాలలో బోధన సిబ్బంది నియామకాలు ఆయన కాలంలోనే జరిగాయన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్‌టిఐ కమీషనర్ అంబటి సుబ్బాంవు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల చేతుల్లోనే 'గ్రామీణ భారత ఆవిష్కరణ'



ఏయూ న్యూస్, ఆగస్టు, అధ్యాపకుల కృషితోనే 'గ్రామీణ భారత ఆవిష్కరణ' సుసాధ్యమని ఆంధ్రవిశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎం. ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ విద్యామండలి, ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్రం మరియు ప్రభుత్వపాలనా శాస్త్రం సంయుక్తంగా నిర్వహించిన ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రొగ్రెమ్ ముగింపు సభలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందాలంటే, ముందుగా గ్రామాల్లో మౌలికవసతుల కల్పన జరగాలన్నారు. గ్రామీణ ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయాలంటే అధ్యాపకులే ప్రత్యక్షంగా పాల్గొన్న ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ఎంతైనా అవసరమని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన దేశాల్లో తరగతి గది నుంచి క్షేత్రపర్యటన కార్యక్రమాల నిర్వహణ వుందన్నారు. విశిష్టాతిథిగా పాల్గొన్న అకడమిక్‌డీన్ (విద్యావిషయక వ్యవహారాల) ఆచార్య కె. వెంకటరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులు సుమారు ఎనభై శాతం మంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవారేనని, వారు శ్రద్ధ వహించడం ద్వారా గ్రామాల అభివృద్ధి త్వరితగతిన సుసాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా తన గ్రామీణజీవితాన్ని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులు బృందాలవారీగా తమ అధ్యయనాల్నీ పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం ధృవీకరణ పత్రాల పంపిణీ జరిగింది.

**ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిని కలిసిన నిర్వహకులు:**

ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రొగ్రెమ్ సంధానకర్త రాజనీతిశాస్త్రవిభాగాధిపతి డాక్టర్ పి.ప్రేమానందం, సమన్వయకర్త మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ విద్య మండలి అధ్యాపకుడు ఎం. శాయికిరణ్ , సహ సమన్వకర్తగా డాక్టర్ నాగరాజు, డాక్టర్ కె.సత్యనారయణ, డాక్టర్ జి.కె.డి. ప్రసాద్ తదితరులు ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిని కలిసి కార్యక్రమ వివరాలు తెలియజేసి జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నిర్వహకులను అభినందించారు. ఇటువంటి అభివృద్ధి అధ్యయన కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.

# వీసీ ప్రసాదరెడ్డిని అభినందించిన డిపిఎస్ ఉపాధ్యక్షులు

ఏయూ న్యూస్, ఆగస్టు, ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని హైదరాబాద్‌లోని దిల్లీ పబ్లిక్ స్కూల్స్ ఉపాధ్యక్షులు డాక్టర్ యు.వి రమణ భేటీ అయ్యారు. వర్సిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆచార్య ప్రసాద రెడ్డిని అభినందించారు. అనంతరం ఇరువురు విద్యారంగ అంశాలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ వర్సిటి అభివృద్ధి చేసే ప్రతిభ ఈ వీసీ కి ఉందన్నారు.

# వీసీ ప్రసాదరెడ్డితో జర్మనీ సాంకేతిక నిపుణుడు

ఏయూ న్యూస్, ఆగస్టు, ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో జర్మనీలోని హెచ్‌టిసి గ్లోబల్ , గ్లోబర్ ఇంజనీరింగ్ డిప్యూటి డైరెక్టర్ అడపా రామ గోవింద భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి వీసీ ప్రసాద రెడ్డిని అభినందించారు. అనంతరం వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. కార్యక్రమంలో విశాఖ పోర్టు ట్రస్ట్ పూర్వ పిఆర్‌ఓ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

1 వపేజీ తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షలను సదస్సులు, అధికార వికేంద్రీకరణ జరుగుతాయన్నారు. విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో రౌండ్‌టేబుల్



సాకారం చేసే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ విద్యార్థిని ఉపాధిని కల్పించే విధంగా విద్యా వ్యవస్థను సమూలంగా మార్పు చేయడం జరుగుతోందని, దీనిలో ప్రతీ వ్యక్తి భాగం కావాలన్నారు. రానున్న కాలంలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అర్ధవంతమైన అంతర్జాతీయ సమావేశాన్ని ఇర్వహిస్తామన్నారు. నవంబరు మాసంలో స్నాతకోత్సవం నిర్వహిస్తామని వెల్లడించారు. యువతకు నైపుణ్యాలను అందించే చర్యల్లో భాగంగా ఏపిఎస్‌డిసి, నాస్‌కామ్‌లతో అవగాహన ఒప్పందాలను చేసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థిలో స్ఫూర్తిని రగిలిస్తూ



అత్యున్నత శిఖరాలను అదిరోహింపచేసే శక్తి ఆచార్యునికి ఉందన్నారు. ఒక పుస్తకం, పెన్, ఆచార్యుడు కలిస్తే సమాజ గతిని, విశ్వప్రగతిని మార్చడం సాధ్యపడుతుందని తాను బలంగా విశ్వసిస్తానన్నారు. ముందుగా ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న జాతిపిత మహాత్మగాంధీ విగ్రహం వద్ద పువ్వులు ఉంచి నమస్కరించారు. అనంతరం త్రివిధ దళాల ఉద్యోగులు, ఎస్‌సిసి, ఏయూ సెక్యూరిటీ విభాగం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఏయూ సంగీత విభాగం విద్యార్థినులు దేశభక్తి గీతాలను అలపించారు.







# ఏయూలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ప్రారంభం
# సంచాలకునిగా ఆచార్య పల్లంశెట్టి నియామకం

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, ఆగస్టు, ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ప్రారంభమైంది. గతంలో ఏయూకు విచ్చేసిన భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏయూలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీన్‌సు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నేడు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్సిటీలో ప్రత్యేకంగా సెంటర్ ఫర్ డిఫెన్స్ సెంటర్ సేవలను ప్రారంభించారు. సెంటర్ తొలి సంచాలకులుగా కంటప్యూస్ సైన్స్, సిస్టమ్స్ ఇంజనీరింగ్ ఆచార్యులు ఎస్.పల్లశెట్టిని నియమించారు. తన కార్యాలయంలో ఉత్తర్వులను అందజేసి ఆచార్య పల్లంశెట్టిని అభినందించారు. ఏయూ డెల్టాస్టడీస్ కేంద్రంలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎయిర్‌ఫోర్స్‌లో 8, ఇండియన్ నేవీతో 6, ఇండియన్ కోస్ట్‌గార్డ్‌తో 4 చేసుకుంది.వీటన్నింటికి ఇకపై సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీన్ సమన్వయంతో నిర్వహించడం జరుగుతుంది. త్రివిధ దళాలలకు అందించే శిక్షణ కార్యక్రామలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు ఈ కేంద్రం నుంచి జరుపుతారు.కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఏయూ రక్షణ రంగాల కార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల్లో భావనైపుణ్యాలు పెంపొందించాలి

ఏయూ న్యూస్, ఆగస్టు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో భావ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఏయూ అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు అన్నారు. బుధవారం ఉదయం ద్వారకానగర్‌లో ఏర్పాటు చేసిన ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ కేంద్రం 'టాఓ ఎడ్యుకేర్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతకు సాఫ్ట్‌స్కిల్స్, భావ నైపుణ్యాలపై తర్ఫీదును అందించడం ద్వారా వారిలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడం సాధ్యపడుతుందన్నారు. విద్య పరమార్ధం సేవ అని, పేదవారికి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉచిత సేవలను అందించాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు.ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి భాషా నైపుణ్యాలు దోహదకారిగా నిలుస్తాయన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం..

## ఏయూ ప్రిన్సిపాల్ రామ్మోహనరావు



ఏయూ న్యూస్, జూలై, వర్సిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఏయూ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు, ఇంజనీరింగ్‌కళాశాలలో ఆచార్య పేరి శ్రీనివాస రావు, న్యాయ కళాశాలలో ఆచార్య ఎస్.సుమిత్ర, సైన్స్ కళాశాలలో ఆచార్య టి.వినోద రావు, ఫార్మశీ కళాశాలలో ఆచార్య కె.వి రమణ మూర్తి, మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆచార్య ఎస్.సుమిత్ర, ఐఏఎస్ఇలో ఆచార్య శివప్రసాద్, దూరవిద్య కేంద్రంలో ఆచార్య పి.హరి ప్రకాష్, వైద్యశాలలో ఆచార్య కె.ఎస్.ఎన్ మూర్తిలు జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఏయూ తెలుగు మాధ్యమం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ సంగీతంపై జాతీయ సదసు

ఏయూ న్యూస్, ఆగస్టు, ఆంధ్రవిశ్వవిద్యాలయం సంగీత విభాగం నిర్వహణలో సెప్టెంబర్ 12వతేదీ నుంచి భారతీయ సంగీతంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు సంగీత విభాగాధిపతి ఆచార్య సరస్వతి విద్యార్థి తెలిపారు. సెప్టెంబరు 5వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ గడువును పొడిగించడం జరిగిందన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొనదలచిన వారు సత్వరం తమ పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం 6300612480, 8121833551 నంబర్లలో సంప్రదించాలి. వర్క్‌షాప్‌లో సంగీత నాటక అకామడి అవార్డు గ్రహీత డి.రాఘవాచారి, యూనివర్సిటీ ఆఫ్ కేలర ఆచార్యుల బి.పుష్ప, మహువ నంది, డాక్టర్ రామవరపు మాధురి తదితరులు పాల్గొంటారన్నారు. రెండవ రోజున ఉదయం ఆచార్య ఏ.అనూరాధ, ఆచార్య మండపాక శారద, ఆచార్య కె.సరస్వతి విద్యారిఎథలు, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు డి.వి.ఎస్ శాస్త్రిలు ప్రసంగాలు, శిక్షణ ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సంగీతప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.